# ఇండియన్ పాలిటీ

★ రాజ్యాంగంలోని 5 - II ప్రకరణలు దేశంలో పౌరసత్వానికి సంబంధించినవి.

★ ఒక బిల్లు ద్రవ్య బిల్లా, కాదా అనే అంశాన్ని నిర్ణయించేది - లోక్‌సభ స్పీకర్

★ కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించే సుప్రీంకోర్టు అధికారం ప్రాథమిక అధికార పరిధి కిందకు వస్తుంది.

★ భారత రాష్ట్రపతిపై అభిశంసన తీర్మానాన్ని పార్లమెంటు ఉభయ సభల్లో ఎక్కడైనా ప్రవేశపెట్టొచ్చు.

★ కేంద్రం విధించి, రాష్ట్రాలు వసూలు చేసుకునే పన్ను - స్టాంప్ డ్యూటీ

★ చట్టం ద్వారా సమాన రక్షణ అనే పదాన్ని అమెరికా రాజ్యాంగం నుంచి గ్రహించారు.

★ బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసులను అమలు చేసిన రెండో రాష్ట్రం - ఆంధ్రప్రదేశ్

**1.** కిందివాటిని జతపరచండి.

a) ఫ్రెంచ్ రాజ్యాంగం　　i) రాష్ట్రపతి పాలన

b) జపాన్ రాజ్యాంగం　　ii) జీవించే హక్కు

c) బ్రిటిష్ రాజ్యాంగం　　iii) అటార్నీ జనరల్

d) భారత ప్రభుత్వ చట్టం-1935　　iv) గణతంత్ర విధానం

1) a-ii, b-iii, c-i, d-iv　2) a-iv, b-ii, c-i, d-iii

3) a-iv, b-ii, c-iii, d-i　4) a-iv, b-i, c-iii, d-ii

**2.** రాజ్యాంగ పరిషత్ కమిటీల్లో అతి పెద్దది?

1) సభా కమిటీ　2) సలహా సంఘం

3) రాష్ట్రాల సంప్రదింపుల కమిటీ　4) ముసాయిదా కమిటీ

**3.** ఆర్టికల్ 352 ను అనుసరించి జాతీయ అత్యవసర పరిస్థితి విధిస్తే ఏ అధికరణలు తప్ప మిగిలిన ప్రాథమిక హక్కులన్నీ రద్దవుతాయి?

1) 19, 20　2) 18, 19　3) 20, 21　4) 22, 23

**4.** 'రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు, లక్ష్యాలను తెలుసుకోవడానికి ప్రవేశిక ఒక తాళం చెవి లాంటిది' అన్నదెవరు?

1) బి.ఆర్. అంబేద్కర్　2) జస్టిస్ హిదయతుల్లా

3) ఒ. డయ్యర్　4) ఎం.ఎ. నానీ పాల్కీవాలా

**5.** ఆదేశిక సూత్రాలకు సంబంధించి కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) వీటికి న్యాయ రక్షణ ఉంది.

బి) రాజ్యాంగంలో 35 నుంచి 53 వరకు ఉన్న ప్రకరణలు రాజ్య విధాన ఆదేశిక సూత్రాల గురించి వివరిస్తాయి.

సి) ఆదేశిక సూత్రాల అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శాసనాలు చేయాలి.

1) ఎ మాత్రమే　2) బి మాత్రమే　3) సి మాత్రమే　4) ఎ, బి, సి

**6.** భారత ప్రభుత్వ చట్టం - 1935 ప్రకారం కిందివాటిలో సరైనవి?

ఎ) కేంద్రంలో ద్వంద్వ పాలన రద్దు చేసి రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు.

బి) కేంద్రం, రాష్ట్రాల మధ్య సమాఖ్య వివాదాలను పరిష్కరించడానికి 1935 లో ఫెడరల్ కోర్టు ఏర్పాటు చేశారు.

1) ఎ మాత్రమే　2) బి మాత్రమే

3) ఎ, బి రెండూ　4) ఏదీ సరికాదు

7. సుప్రీంకోర్టు ఇచ్చిన ఏ తీర్పును అధిగమించడానికి 24 వ రాజ్యాంగ సవరణ చేశారు?

1) గోలక్‌నాథ్ 2) కేశవానంద భారతి

3) బెరుబెరి 4) మినర్వా మిల్స్

8. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం ఎవరికి ఉంది?

1) భారత రాష్ట్రపతి 2) పార్లమెంట్

3) భారత ప్రధాన న్యాయమూర్తి 4) లా కమిషన్

9. కిందివాటిలో సరైవాటిని గుర్తించండి.

ఎ) కేంద్రంలో మంత్రిమండలి సమష్టిగా పార్లమెంటుకు బాధ్యత వహిస్తుంది.

బి) కేంద్ర మంత్రులు భారత రాష్ట్రపతి అభీష్టం మేరకు పదవిలో ఉంటారు.

సి) శాసనపరమైన ప్రతిపాదనల గురించి సమాచారాన్ని ప్రధానమంత్రి రాష్ట్రపతికి కచ్చితంగా తెలియజేయాలి.

1) ఎ మాత్రమే 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

10. కిందివాటిలో రాష్ట్ర గవర్నర్‌కు కల్పించిన విచక్షణ అధికారాలు ఏవి?

ఎ) ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి నివేదిక పంపడం.

బి) మంత్రులను నియమించడం.

1) ఎ సరైంది 2) బి సరైంది 3) ఎ, బి 4) ఏదీకాదు

11. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను పెంపొందించే లక్ష్యంతో చేసిన 73 వ రాజ్యాంగ సవరణ చట్టం - 1992 కిందివాటిలో దేన్ని సమకూరుస్తుంది?

ఎ) జిల్లా ప్రణాళిక కమిటీ ఏర్పాటు

బి) అన్ని పంచాయతీల ఎన్నికలు నియంత్రించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘాలు

సి) రాష్ట్ర ఆర్థిక సంఘాల ఏర్పాటు

1) ఎ మాత్రమే 2) ఎ, బి 3) బి, సి 4) ఎ, బి, సి

12. ఏదైనా రాజకీయ పార్టీని జాతీయ పార్టీగా ఎప్పుడు గుర్తిస్తారు?

1) ఆ పార్టీ దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికల్లోనూ పోటీ చేసినప్పుడు.

2) సాధారణ ఎన్నికల్లో పోలైన మొత్తం ఓట్లలో 5% ఓట్లు ఆ పార్టీకి నమోదైతే.

3) కనీసం 3 రాష్ట్రాల్లో ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.

4) ఒక రాజకీయ పార్టీగా 4 లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల్లో గుర్తింపు పొంది ఉంటే.

13. రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యే గరిష్ఠ సభ్యుల సంఖ్య ఎంత?

1) 250 2) 300 3) 450 4) 500

14. కిందివాటిలో మన రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో ఉన్నది ఏది?

1) భాషల జాబితా 2) రాష్ట్ర, కేంద్ర జాబితాలోని అంశాలు

3) ప్రమాణ స్వీకారం, దాని క్రమాన్ని తెలుపుతుంది. 4) రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి విధులు

15. 'సెర్షియోరరి' అంటే?

1) ట్రైబ్యునల్ ఉత్తర్వును రద్దు చేసే ఉత్తర్వు

2) పౌరుడి అక్రమ నిర్బంధాన్ని నిరోధించే హక్కు

3) అక్రమంగా ప్రభుత్వాధికారిగా కొనసాగకుండా నిరోధించే వారెంట్

4) ఆర్థిక శాఖకు చెందిన పదం

**16.** ప్రాథమిక హక్కులకు సంబంధించి కిందివాటిలో సరైనవి?

ఎ) ప్రాథమిక హక్కులకు న్యాయ రక్షణ ఉంది.

బి) వీటికి ఆజ్ఞాపించే స్వభావం ఉంది.

సి) వీటిని రాజ్యాంగంలో 2 వ భాగంలో పొందుపరిచారు.

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఏదీకాదు

**17.** రాష్ట్ర విధానసభలో ఆర్థికబిల్లు ప్రవేశపెట్టాలంటే ఎవరి పూర్వానుమతి అవసరం?

1) రాష్ట్ర ముఖ్యమంత్రి 2) స్పీకర్ 3) గవర్నర్ 4) న్యాయ మంత్రి

**18.** కిందివాటిలో ప్రాథమిక హక్కులకు సంబంధించి తప్పుగా ఉన్న అంశం?

1) ఆర్టికల్స్ 14-18 స్వేచ్ఛా హక్కు 2) ఆర్టికల్స్ 23-24 పీడన నిరోధ హక్కు

3) ఆర్టికల్స్ 29-30 విద్యా సాంస్కృతిక హక్కు 4) ఆర్టికల్స్ 25-28 మత స్వాతంత్ర్యపు హక్కు

**19.** ప్రాథమిక విధులకు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) వీటిని రష్యా రాజ్యాంగం నుంచి గ్రహించారు.

బి) భారత రాజ్యాంగంలో V వ భాగంలో ఆర్టికల్ 51 (బి)లో వీటిని పొందుపరిచారు.

సి) ప్రాథమిక విధుల దినోత్సవం జనవరి 3.

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**20.** కిందివాటిలో రాజ్యాంగ ప్రతిపత్తి ఉన్న సంస్థలు ఏవి?

ఎ) జాతీయాభివృద్ధి మండలి బి) ఎన్నికల సంఘం సి) ఆర్థిక సంఘం

1) ఎ 2) ఎ, బి 3) ఎ, సి 4) బి, సి

**21.** వార్తాపత్రికలు, పుస్తకాలు, ముద్రణలు ఏ జాబితా కిందికి వస్తాయి?

1) కేంద్ర 2) రాష్ట్ర 3) ఉమ్మడి 4) అవశిష్ట అంశాలు

**22.** కిందివాటిలో సుప్రీంకోర్టుకు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు సుప్రీంకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, అయిదుగురు ఇతర న్యాయమూర్తులు ఉండేవారు.

బి) ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, 30 మంది ఇతర న్యాయమూర్తులు ఉన్నారు.

సి) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు 65 ఏళ్ల వరకు పదవిలో కొనసాగుతారు.

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఏదీకాదు

**23.** భారతదేశ ఎన్నికల సంఘానికి సంబంధించి కిందివాటిలో సరైనవి గుర్తించండి.

ఎ) భారత రాజ్యాంగంలో 324-329 వరకు ఆర్టికల్స్‌లో ఎన్నికల సంఘం నిర్మాణం, విధులను పేర్కొన్నారు.

బి) రాష్ట్రపతి ఎన్నికలతో సహా ఏ ఎన్నికల వివాదాలనైనా విచారించే అధికారం కేంద్ర ఎన్నికల సంఘానికి ఉంది.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి రెండూ సరైనవే 4) ఎ, బి ల్లో ఏదీ సరికాదు

**24.** రాష్ట్రపతి వీటో అధికారానికి సంబంధించి కింది వాటిలో సరైనవి?

ఎ) రాష్ట్రపతి తిరస్కరించిన ఏదైనా బిల్లు ఎలాంటి పరిస్థితుల్లోనూ చట్టంగా మారదు.

బి) రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ బిల్లును రాష్ట్రపతి వీటో చేయడానికి అవకాశం ఉంది.

1) ఎ మాత్రమే 2) బి మాత్రమే 3) ఎ, బి 4) ఏదీకాదు

**25.** 'భారత సమాఖ్య లక్షణాలకు' సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?

ఎ) లిఖిత, దృఢ రాజ్యాంగం బి) అధికారాల పంపిణీ సి) ద్వంద్వ పాలన డి) న్యాయ శాఖ ఔన్నత్యం

1) ఎ, బి, సి 2) ఎ, సి, డి 3) ఎ, బి 4) ఎ, బి, సి, డి

**26.** భారత రాజ్యాంగంలోని ఏ భాగంలో కేంద్రం, రాష్ట్రాల మధ్య శాసన సంబంధాలను పేర్కొన్నారు?

1) X 2) XI 3) XII 4) XIII

**27.** కింద పేర్కొన్నవారిలో రాజ్యాంగ పరిషత్‌లో ప్రాతినిధ్యం లేని వ్యక్తి ఎవరు?

1) విజయలక్ష్మీ పండిట్ 2) హంసా మెహతా

3) దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ 4) సుజాతా మనోహర్

**28.** కేంద్ర, రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం కోసం అంతర్ రాష్ట్ర మండలి ఏర్పాటు చేయాలని పేర్కొన్న ఆర్టికల్?

1) 261 2) 262 3) 263 4) 264

**29.** నూతన రాష్ట్రాల ఏర్పాటు అంశం ఏ షెడ్యూల్‌లో ఉంది?

1) 1 వ 2) 10 వ 3) 4 వ 4) 6 వ

**30.** సుప్రీంకోర్టు కింది ఏ కేసుల్లో తీర్పు సందర్భంగా న్యాయ సమీక్షాధికారాన్ని ఉపయోగించింది?

1) కేశవానంద భారతి 2) గోలక్‌నాథ్ 3) మినర్వా మిల్స్ 4) పైవన్నీ

**31.** ఓటింగ్ వయోపరిమితిని 21 నుంచి 18 ఏళ్ల వయసుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా తగ్గించారు?

1) 60 2) 61 3) 62 4) 63

**32.** రాజ్యసభకు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే సభ్యుల సంఖ్య?

1) 3 2) 4 3) 5 4) 6

**33.** సాధారణ బిల్లు ఆమోదం పొందడంలో విభేదాలు తలెత్తితే ఏ ఆర్టికల్ ప్రకారం ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తారు?

1) 107 2) 108 3) 117 4) 118

**34.** కిందివాటిలో సరికాని జత?

| కమిటీ | – | అధ్యక్షుడు |
|---|---|---|
| 1) రూల్స్ కమిటీ | - | రాజేంద్ర ప్రసాద్ |
| 2) స్టీరింగ్ కమిటీ | - | జి.వి. మౌలాంకర్ |
| 3) ప్రాథమిక హక్కుల కమిటీ | - | జె.బి. కృపలానీ సబ్ కమిటీ |
| 4) సభా వ్యవహారాల కమిటీ | - | కె.ఎం. మున్షీ |

**35.** ఆర్టికల్ 371 - A కింది ఏ రాష్ట్రానికి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తుంది?

1) మహారాష్ట్ర, గుజరాత్ 2) ఆంధ్రప్రదేశ్

3) నాగాలాండ్ 4) అసోం

**36.** కిందివారిలో ఎవరు పార్లమెంట్ ఉభయ సభలో సభ్యులు కానప్పటికీ పార్లమెంటు సమావేశానికి హాజరు కావచ్చు?

1) భారత ఉపరాష్ట్రపతి 2) భారత సొలిసిటర్ జనరల్

3) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ 4) భారత అటార్నీ జనరల్

**37.** ఎస్.ఆర్. బొమ్మై - యూనియన్ ఆఫ్ ఇండియా కేసు రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌పై విస్తృతంగా వ్యాఖ్యానించింది?

1) 29 2) 32 3) 353 4) 356

**38.** గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్న రాష్ట్రం?

1) బిహార్ 2) అసోం 3) మధ్యప్రదేశ్ 4) నాగాలాండ్

**39.** భారత రాజ్యాంగంలో కింది ఏ అంశాన్ని ఆదేశిక సూత్రాల్లో పేర్కొనలేదు?

1) గ్రామ పంచాయతీల ఏర్పాటు, నిర్మాణం

2) పౌరులందరికీ ఉమ్మడి శిక్షాస్మృతి

3) న్యాయశాఖ నుంచి కార్యనిర్వాహక శాఖను వేరుచేయడం

4) మైనార్టీలు విద్యా సంస్థలు ఏర్పాటు చేసుకునే హక్కు

**40.** 'హెబియస్ కార్పస్' రిట్‌ను జారీ చేసే అధికారం ఎవరికి ఉంది?

1) సుప్రీంకోర్టు 2) హైకోర్టు 3) మున్సిఫ్ కోర్టు 4) 1, 2

**జవాబులు**

1-3; 2-2; 3-3; 4-3; 5-3; 6-4; 7-1; 8-2; 9-2; 10-1; 11-4; 12-4; 13-4; 14-2; 15-1; 16-1; 17-3; 18-1; 19-3; 20-4; 21-3; 22-2; 23-1; 24-1; 25-4; 26-2; 27-4; 28-3; 29-1; 30-4; 31-2; 32-2; 33-2; 34-2; 35-3; 36-4; 37-4; 38-3; 39-4; 40-4.

రచయిత: **కోటపాటి హరిబాబు**

www.eenadupratibha.net

www.eenadupratibha.net